విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఓటరు నమోదుపై అవగాహన పెంచండి:కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ 2023 లో భాగంగా ఏర్పాటు చేసిన కాంపెయిన్ ల ద్వారా అర్హులైన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయించాలని కమిషనర్ హరిత ఆదేశించారు. నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం, తహశీల్దార్ లతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర జనాభాతో పోల్చితే ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య తక్కువగా ఉందన్నారు. అర్హులైన ఓటర్ల సంఖ్యను పెంచేందుకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి నూతన ఓటర్ల నుంచి ఫారం 6,7,8 క్లెయిమ్‌లను సేకరిస్తారని తెలిపారు. 09వతేదీన ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును బూత్ లెవెల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంచామని, ఓటర్లు పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కమిషనర్ సూచించారు. నూతన ఓటరు నమోదు, ఓటరు వివరాల మార్పు చేర్పులకై అవసరమైన అన్ని ఫారములు అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఓటర్లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అర్బన్ తహశీల్దార్, ల్యాండ్ అక్విజేషన్ తహశీల్దార్, ఇంచార్జ్ డిసిపి, అర్బన్ డిప్యూటీ తహశీల్దార్, నగర పాలక సంస్థ ఎలక్షన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

మంత్రి నివాసంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి చర్చలు

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల్లూరు జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు తోపాటు ఉదయగిరిలో పలు పథకాలకు నిధులను కేటాయించాలని మంత్రితో చర్చించారు.

డెంగ్యూ విజృంభనకు నీటి నిల్వలే కారణం

విశాలాంధ్ర- గుడ్లూరు: నీటి నిల్వలే డెంగ్యూ విజృంభనకు ప్రధాన కారణమని, కాబట్టి ప్రతి ఒక్కరు వారి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ మారుతీరావు అన్నారు. మండలం పరిధిలో గల అన్నీ సచివాలయాల పరిధిలో ఫ్రైడే-డ్రైడే (శుక్రవారం-పొడివారం) కార్యక్రమం స్థానిక మెడికల్ ఆఫీసర్ మారుతీరావు ఆదేశాల మేరకు వారి సిబ్బందితో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో గల ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఇంటిలో వారికి ఏమన్నా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుంటూ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారుతీరావు మాట్లాడుతూ ప్రస్తుతం అల్పపీడనాల ప్రభావంతో వర్షాలు పడుతున్నందున దోమలు పెరిగి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టవచ్చని ఆయన అన్నారు. నీటి నిల్వలు లేకుండా చూడడం, ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్య కరమైన వాతావరణాన్ని సృష్టించుకోవచ్చునని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని మెడికల్ ఆఫీసర్ మారుతీరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్ రావు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, ఎమ్ఎల్‌హెచ్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా కెనరా విద్యా జ్యోతి:మేనేజర్

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ప్రతిభావంతులైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం అండగా నిలుస్తోందని ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ సాయి కిరణ్ తెలిపారు. శుక్రవారం కావలి ఎడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు విద్యా జ్యోతి స్కాలర్షిప్‌లకు ఎంపికైన విద్యార్థులకు హెచ్ఎం అభినందనలు తెలిపారు. ఐదవ తరగతి నుంచి పదవ తరగతి లోపు కావలి ఎడవల్లి కెనరా బ్యాంక్ పరిధిలో ఉన్న శ్రీ కొలను, కావలి ఎడవల్లి, గుంపర్లపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఈ స్కాలర్షిప్‌లో అందిస్తున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శశి వర్ధన్ బాబు, పోతులూరయ్య ,అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సేవకు నిదర్శనం వైయస్ జగన్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని జనం హృయాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిసిపోతారని,సేవకు దార్శనికుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పోకూరు వైసీపీ సీనియర్ నాయకులు అప్పనబోయిన రామయ్య అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టి ఇచ్చిన వాగ్దానాలను మేనిపెస్టోను ఒక పవిత్ర గ్రంధం లా భావించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వారు కొనియాడారు. ప్రజాసంకల్పపాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికే 95శాతం పైన అమలు పరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.కరోనా విపత్కర పరిస్థితులలో రాష్ట్రాన్ని ఆర్థికసమస్యలు చుట్టుముట్టినా మొక్కవోని దీక్షతో పేదప్రజలకోసం సంక్షేమపథకాలు అమలు చేశారనిఅన్నారు.నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పపాదయాత్ర ఫలితమే పేదబడుగు బలహీన వర్గాలకోసం ఎన్నో సంక్షేమపథకాలకు శ్రీకారం చుట్టారనిఅన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో నిరు పేదప్రజలకు మరింత మేలుచేసేలా పరిపాలన కొనసాగిస్తారని వారు ఆకాంక్షించారు.స్థానికశాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో సంక్షేమఫలాలు సమర్థవంతంగా అమలుచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని వారు అన్నారు.

చల్లోపల్లిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర-మనుబోలు: జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల ప్రకారం మనుబోలు మండలంలోని చెర్లోపల్లికి పోవు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త కుప్పలను ,చిత్తు కాగితాలను డోజర్ తో తొలగించి, ట్రాక్టర్ మరియు ర్యాలీలో నింపి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు వద్దకు తరలించడం జరిగింది .ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తరణ అధికారి పుట్టా రమణయ్య ,మనుబోలు మేజర్ పంచాయతీ కార్యదర్శి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో జరిగినవి. ఈ చెత్త కుప్పలు ఎప్పటినుంచో అక్కడ ఉన్నవి. సానిటరీ మేస్త్రి నరసారెడ్డి ,పారిశుద్ధ్య కార్మికుల రమణయ్య, వెంకయ్య ,మునియమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర

విశాలాంధ్ర-కలిగిరి: విజయవాడ ఉండవల్లిలో శుక్రవారం తెలుగుదేశం దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారాలోకేష్‌ను ఆయన నివాసంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, బీసీ లకు కార్పొరేషన్ ద్వారా ఎటు వంటి ప్రయోజనం లేకుండా చేస్తున్న చర్యలను ప్రజల్లో కి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారని అన్నారు.

వాలంటీర్లు నిబద్ధతో పనిచేయాలి : ఎంపిడిఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు : వాలంటీర్లు నిబద్ధతో పనిచేసి ప్రభుత్వ లక్షాలను విజయవంతం చేయాలని ఆత్మకూరు ఎంపిడిఒ సీ శ్రీనివాసులు తెలియ జేశారు. శుక్రవారం వాశిలి సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగతున్న ఎస్ డీజీ హౌస్ హెూల్డు, ఆయుష్మాన్ భారత్ సర్వేల ను పూర్తి చేయాలని ఆయన సూచించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా వారానికి కనీసం మూడు రోజులు వేయాలని అన్నారు. వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్ లో ఏటువంటి అవతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఆధార్ స్పెషల్ డ్రైవ్ పనితీరును సర్పంచ్ చెలికా రమతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామం లోని ఎస్టీ కాలనీవాసులు తమ ప్రాంతం లో పందుల సమస్య ఎక్కువగా ఉందని, పరిష్కరించాలని కోరగా సత్వరమే సంబంధిత వారి తో మాట్లాడి సమస్య ను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు.

సైబర్ నేరగాళ్ల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో : ప్రజలందరూ డిజిటల్ బ్యాంకింగ్ కార్యకలాపాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి, సైబర్ నేరగాళ్ల మోసాల బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నెల్లూరు నగరంలోని జి పి ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, అంతర్గత ఫిర్యాదుల పరిష్కారంపై జాతీయ సమగ్ర అవగాహన సదస్సును హెచ్డిఎఫ్సి బ్యాంక్ నిర్వహించింది. ఈ అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ విజయరావుతో కలిసి జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలామంది వినియోగదారులు ఇంకా పాత పద్ధతులను వాడుతున్నారని, భయాలు, అపోహలు వీడి బ్యాంకింగ్ సేవల్లో వచ్చిన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆన్లైన్, నెట్ బ్యాంకింగ్, ఫోన్ పే, గూగుల్ పే వంటి అనేక డిజిటల్ కార్యకలాపాలు విస్తరించాయని, ప్రతి ఒక్కరు కూడా డిజిటల్ కార్యకలాపాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. చాలామంది అత్యాశకు లోనై సైబర్ నేరగాళ్ల మాయలో పడి ఓటిపి, వాట్సాప్ లింకులు, పిన్ నెంబర్లు, ఈమెయిల్, షాపింగ్ కూపన్లు, డిస్కౌంట్ ఆఫర్లు ఇలా రకరకాలుగా జరుగుతున్న మోసాల బారినపడి డబ్బును పోగొట్టుకుంటున్నారని, ఇలాంటి వాటికి దూరంగా ఉండి ఇతర వ్యక్తులకు వ్యక్తిగత వివరాలను తెలపకూడదన్నారు. ప్రభుత్వం కూడా అనేక రకాల సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా బ్యాంకు ఖాతాలోని జమ చేస్తుందని, ప్రజలందరూ ఆన్లైన్ లావాదేవీలపై అవగాహన కలిగి సులభతర బ్యాంకింగ్ సేవలు అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ విజయరావు బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించి జరుగుతున్న ఆన్లైన్ మోసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా తెలిపి, ప్రజలు మోసాలబారిన పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. తొలుత డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ టంగుటూరి శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ బ్యాంకింగ్ కార్యకలాపాలు, ఆన్లైన్ మోసాలపై గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ఆర్‌బిఐ సూచనల మేరకు అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు చెప్పారు. బ్యాంకులకు రాలేని వయోవృద్ధులు, దివ్యాంగులు విత్ డ్రా ఫారంపై వేలిముద్ర లేదా కాలి ముద్ర లేదా మరి ఏదైనా ప్రత్యేక ముద్ర వేసి పంపితే డబ్బులు బ్యాంకులు అందిస్తాయని, ముందుగా ఈ సమాచారాన్ని బ్యాంకులకు తెలిపి, బ్యాంకుకు రాలేని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. అనంతరం నాబార్డ్ రూపొందించిన డిస్టిక్ పొటెన్షియల్ మాస్టర్ ప్లాన్ బుక్లెట్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి, డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ టంగుటూరి శ్రీకాంత్ ప్రదీప్, నాబార్డ్ డీడీఎం రవి సింగ్, హెచ్డిఎఫ్సి బ్యాంకు డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ మణికంఠ శర్మ, కెనరా, ఏపీజీబీ బ్యాంకుల రీజినల్ హెడ్స్ శ్రీనివాస కన్నన్, శైలేంద్రనాథ్, హెచ్డిఎఫ్సి మేనేజర్ విష్ణువర్ధన్, పలు బ్యాంకుల ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా తీర్చుదిద్దుదాం:ఎస్పీ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నాటుసారా కాసే కుటుంబాలకు జీవనోపాధి కల్పనలో భాగంగా పరివర్తన 2.0 కార్యక్రమం నిర్వహణ. ప్రజల ఆరోగ్యాన్ని కాలరాస్తూ, కాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్న నాటుసారాపై అందరం కలిసి నిర్మూలించాలని సూచిచారు. కావలి రూరల్ పరిధికి చెందిన 24 కుటుంబాలకు 24 లక్షలు అందజేసి కొత్త జీవితానికి నాంది పలకాలన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన భవనం నందు నాటు సారా రహిత హరిత గ్రామాలలో ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కావలి ఎమ్మెల్యే నిర్వహించిన పరివర్తన 2.0 కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. కావలి రూరల్ పరిధికి చెందిన 24 కుటుంబాలకు ఒక్కో లక్ష చొప్పున 24 లక్షలు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాటు సారా తాగడం వలన శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించి ప్రాణాపాయ స్థితికి తీసుకెళ్తాయని, ఆరోగ్యం క్షీణిస్తుందని, జీవితకాలం సగం తగ్గిపోతుందని, తద్వారా కుటుంబం రోడ్డున పడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అంది పుచ్చుకొని అన్ని కుటుంబాలు కొత్త జీవితానికి నాంది పలకాలని సూచించారు. కాలేజీలకు వెళ్తున్న విద్యార్థులపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని, అవారాగా తిరుగుతున్న వారి తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనించాలని, లేకుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని తెలిపారు. అక్రమంగా నాటు సారా తయారీ, విక్రయిస్తే క్రిమినల్ కేసులు, కఠిన చర్యలు తీసుకుంటాం, ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఎస్ఇబి అడిషనల్ ఎస్పీ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ నాటు సారా తయారీ, విక్రయాలు మానుకొని మంచి మార్గంవైపు నడుచుకోవాలని సూచించి, పరివర్తన 2.0 కార్యక్రమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ పరివర్తన కార్యక్రమంలో ఎస్పీ పాటు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి, కావలి ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్ఇబి అడిషనల్ ఎస్పీ, పిడి డిఆర్‌డిఏ, ఇతర అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కావలి : నకిలీ సర్టిఫికెట్స్‌తో వైద్య వృత్తి చేస్తూ, పీజీ డిగ్రీ లేకుండానే హాస్పిటల్ నిర్వహణ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్ ఉమాచంద్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కావలి పట్టణానికి చెందిన మంగిలపూడి వెంకటేశ్వర్లు రెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ పట్టణంలోని (పాత రమా దేవి) హాస్పిటల్ లో నిర్వహిస్తున్న డాక్టర్ ఉమా చంద్ హాస్పిటల్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. డాక్టర్ ఉమాచంద్ చైనాలో ఎంబీబీఎస్ చదివారన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో సాదనా మెడికల్ కళాశాలలో పీజీ చేసినట్లు తెలుపుతున్నారని, పీజీ అక్కడ చేస్తే ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ లో పీజీ సర్టిఫికెట్ ఎలా పొందారో తెలపాలన్నారు. ఖచ్చితంగా నకిలీ సర్టిఫికెట్ లతో వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు ఆయన ఆరోపించారు. అసలు నీట్ ఎగ్జామ్ వ్రాసినట్లు కూడా ఆదారం లేదన్నారు. డాక్టర్ ఉమాచంద్ కు సంబంధించిన కొన్ని ఆధారాలను ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా సంపాదించినట్లు తెలిపారు. కరోనా సమయంలో ప్రభుత్వం కొన్ని వైద్యశాలలకు, కొందరు వైద్యులకు వైద్యం చేసేలా అనుమతులు ఇస్తే ఏ పర్మిషన్ లేకుండానే డాక్టర్ ఉమాచంద్ వైద్యం చేసి కోట్ల రూపాయలు లబ్ది పొందారన్నారు. అలానే డాక్టర్ ఉమాచంద్ తండ్రి అయిన ఆరికట్ల సధాకర్ ఆయన కుమారుడు డాక్టర్ ఉమాచంద్ తో పాటు మరొక ఇద్దరి డాక్టర్ల దగ్గర రెండు కోట్ల రూపాయలు లంచంగా తీసు కుని ఇలానే దొంగ సర్టిఫికెట్‌లు తెచ్చి ఇచ్చార న్నారు. అతని పై కూడా అధికారులు విచారణ జరపాలని కోరారు. ఇవన్నీ కూడా నాకు తెలుసని నా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. ఉమాచంద్ తండ్రి నాతో పాటు నా పాట్నర్ గా కాంట్రాక్టు వర్క్ లు చేసారని నన్ను కూడా మోసం చేసారని ఆ విషయాలకు సంబందించి కోర్టులో వాదనలు జరుగుతున్నాయన్నారు. ఇవన్నీ బయటపెట్టిన నాపై డాక్టర్ ఉమాచంద్, ఆయన తండ్రి ఆరికట్ల సుధాకర్ నా ఇంటి చుట్టూ బయట వ్యక్తులచే రెక్కీ నిర్వహిస్తున్నారని వారి నుంచి నాకు ప్రాణహాని ఉందన్నారు. నకిలీ సర్టిఫికెట్ లతో హాస్పిటల్ నడుపుతున్న డాక్టర్ ఉమాచంద్ పై అధికారులు చర్యలు తీసుకొనే వరకు పోరాడతానని ఆయన తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు:కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి గ్రామ స్థాయిలోనే ప్రభుత్వ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కోవూరు మండలంలోని పోతిరెడ్డి పాలెం, గంగవరం గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల్లోని హాజరు పట్టి తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమం పక్కాగా చేపట్టి నేరుగా నగదు బదిలీ (డిబిటి) ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హులైన వారి జాబితా రూపొందించి వచ్చే 10 రోజుల్లోగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఇంటి స్థలము ఆధార్ కార్డులు త్వరితగతిన గ్రామస్థాయిలోనే పొందే లాగా లబ్ధిదారులకు పూర్తి సహాయ సహకారాలు తప్పనిసరిగా అందించాలన్నారు. ఈ ప్రభుత్వ పథకాలు రాలేదని అర్హులైన ఏ ఒక్కరు కూడా జిల్లా కేంద్రానికి రాకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. పిల్లలకు సైతం ఆధార్ కార్డు పొందేలా ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు . స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యం పక్కాగా నిర్వహించాలన్నారు. విద్యుత్ చార్జీలు చెల్లించారా లేదా అని విచారిస్తూ బకాయిలు చాలా ఉన్నందున ఎంపీడీవోలు చురుకైన పాత్ర పోషించి చార్జీల వసూలుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు లబ్ధిదారులకు ఆదాయ పన్ను సమస్య ఉందని దాంతో అర్హత లేకుండా పోతోందని సచివాలయ సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయన్నారు. జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 12.75 లక్షల మొక్కలను నాటాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలను భాగస్వామ్యం చేశామని రాష్ట్రంలోనే మన జిల్లా మొక్కలు నాటే కార్యక్రమంలో ముందంజలో ఉందన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ వార్డు సచివాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందన్నారు. కొత్తగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాల ప్రాంగణంలో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో మంచి వాతావరణం లో ఉద్యోగులు పనిచేసే విధంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు చేరువ చేసే విధంగా సచివాలయ వ్యవస్థ రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 436 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాల భవనాలు ఉన్నాయన్నారు. ఈ భవనాల నిర్మాణం వచ్చే జనవరి కల్లా పూర్తి చేసే విధంగా వేగవంతంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ పథకాలు పొందని వారికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మంజూరు చేస్తున్నారన్నారు. వచ్చే డిసెంబర్ మాసంలో రెండవ విడత పథకాలు మంజూరు చేయడం జరగనుందని ఇందుకోసం ఇప్పటికే అన్ని సచివాలయాల ద్వారా వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు ఇంటింటి సర్వే చేసి అర్హులైనవారి జాబితా రూపొందించి అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఇదివరకు పథకాలు రానివారు త్వరలో వాటి ప్రయోజనాలు పొందుతారన్నారు. ఇంకనూ అర్హత ఉండి పథకాలు రానివారు లబ్ధి పొందేందుకు పది రోజుల్లోగా దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను సచివాలయ సిబ్బంది పరిశీలించి మరల అప్లోడ్ చేయాలని సూచించామన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీలను బలో పేతం చేయడానికి స్వచ్ఛ సంకల్పం వంటి అనేక కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యము - పారిశుద్ధ్యం సంబంధమైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే వివిధ రకాల పన్నులు వసూలు చేయడంతో పాటు 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో వచ్చే సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేందుకు సర్పంచులతోపాటు అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు నేరుగా వారి ఇంటి వద్దకే సేవలందించడం ప్రారంభించి మూడున్నర సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ వ్యవస్థ పూర్తిగా సత్ఫలితాలను ఇస్తుందన్నారు. లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ పనితీరును సమీక్షించడానికి జిల్లా అధికారు లందరూ తనిఖీలు చేయడం జరిగిందని ఇప్పటికే అన్ని సచివాల యాలను పూర్తిగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు ప్రాధాన్యత అంశాలైన పేదలందరికీ ఇళ్లు, ఉపాధి హామీ పనులు, మొక్కలు నాటే కార్యక్రమం ,మనబడి నాడు నేడు పనులు వచ్చే జనవరి ఫిబ్రవరి మాసాంతం కల్లా పూర్తయి ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం యావత్తు సమాయత్తమవుతోందన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ ధనలక్ష్మి, ఆ ఎంపీడీవో శ్రీహరి, తహసిల్దార్ పద్మావతి, సర్పంచులు శ్రీవాణి, లక్ష్మీ కుమారి, హౌసింగ్ ఏఈ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ పరమేశ్వర లింగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించిన సిడిపివో

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం ముద్దుమూడి, చెరుకుమూడి అంగన్వాడి సెంటర్ ను సిడిపిఓ విజయలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ రిజిస్టర్, పిల్లలు ఎంతమంది అంగన్వాడీ కేంద్రానికి వి చ్చేస్తున్నారు. తదితర విషయాలను ఆరా తీశారు. అనంతరం అంగన్వాడి ఆయాలకు పలు సూచనలు సలహాలు చేశారు. అంతేకాకుండా ప్రతిరోజు పిల్లలకు గర్భవతులకు పౌష్టికాహారం అందజేస్తున్నారా, లేదా అడిగి తెలుసు కున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృత్వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రంగమ్మ, అంగనవాడి కార్యకర్తలు రవణమ్మ ,సురేఖ, ఆయాలు రత్నమ్మ పాల్గొన్నారు.

మాజీ మంత్రికి బిజెపి యువమోర్చా నాయకుల సెగ

విశాలాంధ్రబ్యూరో -నెల్లూరు: అయ్యప్ప మాలను అవమానించిన అనిల్ యాదవ్ వెంటనే హిందూ సమాజానికి ముఖ్యంగా అయ్యప్ప భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నెల్లూరులో అనిల్ యాదవ్ ఇంటిని ముట్టడించిన బిజెవైఎంనాయకులు. మాజీ మంత్రి అనిల్ కుమార్ హిందువులను అవమానించారని బిజెవైఎం నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అనిల్ కుమార్ ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తే పోలీసులు వైసీపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని బిజెవైఎం కార్యకర్తలు ఆరోపించారు. శాంతియుతంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న బిజెపి యువమోర్చా నాయకులపై పోలీసుల సమక్షంలోనే రాళ్ళ దాడి చేసిన వైసిపి నాయకులు. రాళ్ల దాడి పోలీసులు సమక్షంలో చేసిన పోలీసులు స్పందించలేదని బిజెవైఎం నాయకులు ఆరోపించారు.

వెపినాపి ఆరోగ్య కేంద్రంలో సెక్టార్ సమావేశం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం లోని వెపినాపి ప్రాధ మిక అరోగ్య కేంద్రంలో పిహెచ్ సి సిబ్బందికి సెక్టార్ సమావేశం నిర్వహిం చడం జరిగిందని మెడి కల్ అధికారి సూర్య ధర్మేంద్ర తెలియజేశారు.ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ శుక్రవారం అరోగ్య కేంద్రంలో సిబ్బంది తో సెక్టార్ సమావేశం నిర్వహించడం జరిగిందని సమావేశంలో నేషనల్ ప్రోగ్రామ్స్అన్నిటి గురించి వివరంగా చర్చించి ట్రైనింగ్ ఇచ్చారు. గవర్నమెంట్ చేయబడిన ప్రతి ఒక్క కార్యక్రమం పూర్తిగా జరిగే విధంగా సక్రమంగా జరిగే విధంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. జరుగుతున్న లెప్రసీస్ స్కానింగ్ గురించి ఎలా జరుగుతుంది అ నే దాని గురించి వివరణ తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో సూపర్వైజర్ కేడర్స్ హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు పాలొన్నారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-కలువాయి: రాజ్యాంగ దినోత్సవాని పురస్కరించుకొని కలువాయి బివిఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం మొదలగు పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.జనార్దన రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం రోజు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు మరియు సిఆర్‌పి మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరం

విశాలాంధ్ర-బిట్రగుంట: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీ ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వనాథరావుపేట గ్రామపంచాయతీ రామస్వామి పాలెం శ్రీ విఘ్నేశ్వర రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ప్రముఖ న్యూరాలజి వైద్యురాలు బిందుమీనన్ పక్షవాతం, మూర్ఛ, నడుము నొప్పి, మెడ నొప్పి, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేస్తారన్నారు. బోగోలు మండలం పరిసర ప్రాంతాలలోని సంబంధిత రోగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల గడువు పెంపు

విశాలాంధ్ర -కందుకూరు: స్వేచ్ఛ సర్వేక్షన్ పోటీల గడువు డిసెంబర్ 5 వరకు పెంచినట్లు కందుకూర్ మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై ప్రజల్లో విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు పోటీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే విద్యార్థులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నరని వివరించారు. స్వచ్ఛ సర్వేక్షన్‌పై విద్యార్థులలో పోటీతత్వం పెంచేం దుకు గడువు పెంచినట్లు తెలిపారు.

ఉపాసన ప్రార్థనలు

విశాలాంధ్ర-తోటపల్లిగూడూరు: ప్రతి మనిషి దైవ చింతన కలిగి వుండాలని ఫెల్లోషిప్ ఆఫ్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ చైర్మన్, పాస్టర్ కుందవరం బాబి ఇమ్మానుయేల్ ఉద్బోధించారు. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం సెంటర్లోని క్రైస్తవ ఆరాధనా మందిరం (ప్రకాశించు దీపం)లో శుక్రవారం ఉపవాస ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసంగిస్తూ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని దైవ సన్నిధిలో గడపాలని సూచించారు. ఈ సందర్భంగా పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ లో ఎజ్రా అనే భక్తుడు ప్రార్థనా మందిరం విషయంలో కనుబరిచిన ఆసక్తి గురించి వివరించారు. ప్రార్థన ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. ముందుగా కాంతమ్మ అనే సహోదరి దేవుడు తన జీవితంలో చేసిన అద్భుత కార్యాలయ గురించి సాక్షం ఇచ్చారు. అనంతరం సంఘస్తులు వివిధ అంశాల గురించి ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ప్రార్థనలకు ముందు మధురమైన ఆత్మీయ గీతాలు ఆలపించి సంఘస్తుల హృదయాలను రంజింప చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస ప్రార్థనలు సాగాయి.

కోవూరు జడ్పీ హైస్కూల్‌లో క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర-కోవూరు: ఏపీసీం జగన్ మోహన్ రెడ్డి. జన్మదిన వేడుకలు పునస్కరించుకొని జడ్పీ హై స్కూల్ లో శుక్రవారం క్రీడలు ప్రారంభం అయింది డిఏఏబి చైర్మెన్, దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి. ఏఎంసి చేర్మెన్ పచ్చి పాల రాదయ్యఎంపీడీఓ శ్రీహరి. సొసైటీ ప్రెసిడెంట్ మల్లి కార్జున్ రెడ్డి. జడ్పీ టీసీ శ్రీలత. ఎంపీపీపార్వతి. క్రీడా అధికారులు ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో మంత్రి కాకాణి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: పొదలకూరు మండల కేంద్రంలోని ఏసీ కాలనీలో గురువారం 9వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. పొదలకూరు ఏసీ కాలనీలో స్థానిక నాయకులు, ప్రజలకు మంత్రికి భారీ గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 53 లక్షలతో నిర్మించిన డ్రైన్‌లను మంత్రి కాకాణి ప్రారంభించారు. గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని గత పది రోజుల్లో గడపగడప కార్యక్రమం ద్వారా 10.80 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని మంత్రి కాకాణి పేర్కొన్నారు.

వ్యాధులపట్ల పశు పోషకులు అప్రమత్తంగా మెలగాలి

విశాలాంధ్ర-గుడ్లూరు: ప్రస్తుతం పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పశు పోషకులు ముఖ్యంగా తెల్ల ఆవులు, ఎద్దులు గల రైతులు అప్రమత్తంగా మెలగాలని స్థానిక పశు వైద్య శాస్త్ర నిపుణులు డాక్టర్: మనురూప్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో లంపీ చర్మ వ్యాధి వైరస్ వల్ల పశువులు చనిపోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ వ్యాధి ఒక్క సారి వస్తే తగ్గడానికి చాలా కాలం పడుతుందని, ఒక్కోసారి అసలు తగ్గకుండా ఉత్పత్తి మరియు శక్తి తగ్గిపోయి మేత తినలేక చనిపోయే పరిస్థితులు ఏర్పడవచ్చునన్నారు. చర్మం మీద అమ్మవారు లాగా గడ్డలు రావడం, ముందు కాళ్ళు, దొమ్మ మరియు వెనుక కాళ్ళు వాపు రావడం మెల్లగా మేత తగ్గించి జ్వరంతో చనిపోతాయని, ఈ వ్యాధి కొత్త వ్యాధి కావున దీనికి ఇంకా వాక్సిన్ కనుగొనలేదన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా ఈ వ్యాధికి అనుబంధ వాక్సిన్ ను మన మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వేయడం జరిగినదన్నారు. పశువులకు ఈ వ్యాధి సోకినట్లు అనిపిస్తే మీ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలలో ఉన్న పశు సంవర్ధక సహాయకులను కానీ, మండలంలోని పశు వైద్య శాలను కానీ సంప్రదించి వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు. వైద్యం తో పాటుగా ఇమ్యూనిటి పెంచడానికి మల్టీ మినరల్ మరియు మల్టీ విటమిన్ సిరప్, టాక్సిన్ బయిండర్స్ తగ్గే వరకు వాడాలని మండల పశు వైద్యాధికారి తెలియజేశారు.

బారాసాహిద్ దర్గాను సందర్శించిన మైనారిటీస్ డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని బారా షహీద్ దర్గా ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైనారిటీస్ షేక్ మస్తాన్ వలి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ మైనారిటీ నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా బారాషహీద్ దర్గా లో నిర్మించిన ఈద్గా నిర్మాణాన్ని ,ఇప్పుడు జరుగుతున్న ఆర్చ్ (ముఖ ద్వారాలు)ల నిర్మాణాన్నిలను పరిశీలించారు. దర్గాలో పారిశుధ్యం పై అధికారులతో మాట్లాడి ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికుల్ని కేటాయించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు సత్తార్ రియాజ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ సంధాని బాషా,దర్గా పరిరక్షణ కమిటీ చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి, వైస్ చైర్మన్ ఖాదర్ బాషా,మైనారిటీ నాయకులు షం షు ద్దీన్, రియాజ్,మస్తాన్ హంషీద్ అలీ,జాహిద్, ఫయాజ్ షాన్ వాజ్,జిలానీ జహీర్ ,షాహుల్ తదితరులు పాల్గొన్నారు.

జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-గుడ్లూరు: భారత దేశ వ్యాప్తంగా 162 జండరు రిసోర్స్ సెంటర్ లు ప్రారంభంలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లూరులో కూడా జండరు రిసోర్స్ సెంటర్ ను శుక్రవారం ఏపీఎం అశోక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు ఏపీడీ , జెండరు ఏపీఎంలు పాల్గొన్నారు. ఎపిడీ మాట్లాడుతూ ఈ సెంటర్ సోషల్ యాక్ట్ లో ప్రతి గురువారం పని చేస్తుందన్నారు. లింగ వివక్షత లేకుండ చూస్తుందని, ముఖ్యంగా బాల్య వివాహాలు, గృహ హింస వంటివి జరగకుండ చూడటం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వెలుగు కార్యాలయంలో ఈ కార్యక్రమం ప్రారంభ అనంతరం, ప్రజలకు అవగాహన కల్పించేందుకు పొదుపు సంఘాల మహిళతో, అధికారులు బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎపిడీ, జండరు ఏపీఎం తో పాటు గుడ్లూరు ఏపీఎం, వెలుగు సిబ్బంది, జండరు బీవోడీ, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకు త్వరితగతిన రుణాలు:కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): నవరత్నాలు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గృహాలు అందించే కార్యక్రమంలో భాగంగా నిర్మించిన టిడ్కో గృహాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. టిడ్కో గృహాల కేటాయింపు ప్రగతిపై మెప్మా, హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి, గృహ రుణాలను వేగవంతంగా మంజూరు చేయించాలని ఆదేశించారు. టిడ్కో గృహాలు మంజూరైనప్పటికీ స్వీకరించేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడి గృహాలు కేటాయించేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరితగతిన లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో మెప్మా పి.డి రవీంద్ర బాబు, హౌసింగ్ ఈఈ ఉమా శంకర్ శాస్త్రి, అధికారులు రామసుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం కూలీలు అరెస్ట్

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక అటవీ ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం దొంగలను నరికి తరలించే ఎర్రచందనం కూలీలను స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో కావలి డిఎస్పి9యు వెంకటరమణ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రానికి చెందిన సుందర్ రాజ్ ముత్తుకృష్ణ దురైరాజ్ పెరుమాళ్ వెంకటేశం సుబ్రమణి అశోక్ గణేషన్ కార్తీక్ అనే ఆరుగురు ఎర్రచందనం అక్రమంగా తరలించే నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని అన్నంపల్లి అటవీ ప్రాంతంలో నుంచి 3 ఎర్రచందనం దుంగలు అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న సుమారు మూడులక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. వీటిని తరలించేందుకు వాహనం కోసం ఎదురు చూస్తుండగా పోలీసులకులకు సమాచారం అందడంతో పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకోగా గమనించిన నిందితులు పారిపోయేందుకు ప్రయత్నించగా చాకచక్యంగా పట్టుకున్నారని డిఎస్పి తెలిపారు. వారి వద్ద నుంచి మూడు ఎర్రచందనం దుంగలు, రెండు కత్తులు, మూడు గొడ్డళ్ళు, ఒకరంపం, ఐదు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ రవిబాబు బాబు, ఎస్సై అంకమ్మ, సిబ్బందిని జిల్లా ఎస్పీ విజయబాబు అభినందించారని తెలిపారు.

సాయినగర్‌లోని ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణం సాయినగర్ లోని ఓ ఇంట్లో దొంగలు చోరీ కి పాల్పడ్డారు. దొంగలు పక్కా రెక్కీతో ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకుని దోపిడికి పాల్పడ్డారు. ఈ ఘటన పట్టణంలోని సాయి నగర్ ఐదవ లైనులో జరిగింది. బాధితుడు రాఘవాచారి ఈ నెల 20 వ తేదీన శబరిమల యాత్రకు వెళ్ళాడు. వారి భార్య, పిల్లలు పట్టింటికి వెళ్ళారు. దొంగతనం జరిగినట్టు శుక్రవారం ఉదయం గమనించిన ఆ ఇంటి యజమాని యాత్రలో ఉన్న రాఘవాచారికి తెలిపారు. ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నట్టు గుర్తించారు. 9 సవర్ల బంగారం తోపాటు కొంత నగదు దోచుకుని పోయినట్టు తెలుస్తుంది. పక్క ఇంటిని కూడా తలుపులు పగలకొట్టినట్టు సమాచారం.

మనుబోలమ్మ దేవాలయంలో సామూహిక లలితాసహస్ర నామ పారాయణం

విశాలాంధ్ర-మనుబోలు: స్థానిక గ్రామదేవత మనుబోలమ్మ దేవాలయంలో శుక్రవారం సామూహిక లలితా సహస్ర నామ పారాయణం చేశారు.ఆలయ అర్చకులు ఫణీంద్ర శర్మ అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం మహిళలతో సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేపట్టి అనంతరం తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకున్నారు.

జిల్లా ప్రగతి, పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి:కాకాణి

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: జిల్లా ప్రగతి, పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజాప్రతినిధుల ఆలోచనలకు అనుగుణంగా వారి సూచనలు, సల హాలను పరిగణలోనికి తీసుకుంటూ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన ఆనం అరుణమ్మ, కలెక్టర్ చక్రధర్ బాబులతో కలసి మైనింగ్, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాలు, హౌసింగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్., ఆర్ అండ్ బి., పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా జిల్లాలో చేపడుతున్న పనులు, కార్యక్రమాల అమలపై క్షుణ్ణంగా సంబంధింత శాఖల అధికారులతో సమీక్షించి ఆయా శాఖల ద్వారా చేపడుతున్న పనులు, కార్యక్రమాలను నిర్దేశించిన గడువులో పూర్తి చేసి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు కలెక్టర్ అధ్వర్యంలో జిల్లాకు సంబంధించి వివిధ శాఖలపై సమీక్షించడం జరిగిందన్నారు. ప్రధానంగా రైతులకు సాగునీరు అందించే నేపథ్యంలో ఇటీవల కురిసిన వర్షాల వలన ఎక్కడైనా కాలువలు, చెరువులు దెబ్బతింటే వాటికి మరమ్మత్తులు చేపట్టి సజావుగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలో జరుగుచున్న మైనింగ్ కార్యకలాపాల వలన అధిక లోడ్‌తో మైనింగ్ రవాణా జరుగుతున్నందున రోడ్లు దెబ్బతినడం, అక్రమ మైనింగ్ వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడటం జరుగు చున్నదని వెంకటగిరి నియోజక వర్గ శాసన సభ్యులు తెలిపిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీ వేసి, అక్రమ మైనింగ్ జరగకుండా నిరోధించడం, అధిక లోడ్ తో వచ్చే వాహనాలను నియంత్రించడం, భవిష్యత్తులో ఎక్కడా ఇలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకునేలా ఆ కమిటీ ఇచ్చే సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకొనేలా నిర్ణయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కడా ఎరువులు కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల రోడ్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వాటి మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీటి కుళాయిని ఏర్పాటు చేయాలని, దీనికి గాను 7,600 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ రెండు రోజుల క్రిందటే జీఓను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, అందులో జిల్లాకు సంబంధించి 344 కోట్ల రూపాయలు నిధులు కేటా యించడం జరిగిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రాధాన్యతా క్రమంలో ఒక ప్రక్క సంక్షేమ కార్యక్రమా లను, మరో ప్రక్క అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వెంకటగిరి, కావలి , ఉదయ గిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగిం ది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ విజయ రావు, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయ ణమ్మ, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ టి. బాపిరెడ్డి, నెల్లూరు ఆర్డీవో మలోల, జిల్లా పరిషత్ సిఈవో చిరంజీవి, డిఆర్డీఏ, డ్వామా పిడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, ఎస్ఈ ఆర్.డబ్ల్యూ ఎస్ రంగ వరప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, డిటిసి చందర్, జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి వెంకటేశ్వర్లు, డిపిఓ ధనలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధికి ఆటంకం:ఆనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం తిక్కన భవన్లో నిర్వహిస్తున్న సమావేశంలో సైదాపురం మండల పరిధిలో గ్రామీణ రహదారులతో పాటు ప్రధాన రహదారులన్ని. అక్రమ మైనింగ్ భారీ వాహనాలతో తరచూ ధ్వంసం కావడంపై ప్రత్యక్ష పరిశీలన స్పెషల్ టీం ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని మాజీమంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నెల్లూరు జిల్లా కలెక్టర్,ఎస్పీ తదితర జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొంతమంది అధికారులు తీసుకొన్న అసమర్థ నిర్ణయాలతో ఇరిగేషన్ శాఖా అమలు కు ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా పైలెట్ ప్రాజెక్టు మూలంగా గిరిజన పేద మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం దాపురించింది. చేపల వేలం పేరుతో ఇచ్చిన ఉత్తర్వుల నిలుపుదల చేసి మత్స్యకారుల హక్కులు కాపాడడానికి హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులతో ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం అనిఆనం రామనారాయణ రెడ్డి సమావేశంలో ప్రకటించారు. అదేవిధంగాటూరిజం ప్రాజెక్ట్ కోసం కండలేరు రిజర్వాయర్ మధ్యలో ఉన్న చిన్న కొండను అభివృద్ధి చేయడానికి అవసరమైనభూకేటాయింపు ప్రక్రియను రెవెన్యూ శాఖ త్వరితగతిన పూర్తి చేయాలనిఆనం రామనారాయణ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. నూతన హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు కండలేరు రిజర్వాయర్ ప్రాంతంలో గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో నిర్వహించి రద్దుకాబడిన 21వశతాబ్దపు గురుకులం ప్రాంతాన్నిరెండు బ్లాకులను హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ నిర్వహించేందుకు చర్యలు చేపట్టాల్సినదిగా ఆనం కోరారు.

మూడు రాజధానులు మాకొద్దు- మూడు మీటర్ల దుప్పటి ఇచ్చి ఆదుకోండి

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి

విశాలాంధ్ర - కావలి : మూడు రాజధానులు మాకొద్దని మూడు మీటర్ల దుప్పటి ఇచ్చి ఆదుకోండి మహా ప్రభో అంటూ దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. శుక్రవారం కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు 80కి గాను బాలికలకు 40, బాలురకు 40 హాస్టల్ చొప్పున ఉన్నప్పటికీ దాదాపుగా హాస్టల్స్ అన్నింటికీ రెండు సంవత్సరాల నుంచి ఒక్క దుప్పటి కూడా ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. పట్టణంలోని సంక్షేమ హాస్టల్ లో దోమలు ఎక్కువై పోయాయని, ఎవరూ పట్టించుకోవడంలేదని తెలియజేశారు. మారిన వాతావరణ పరిస్థితులలో చలిగాలులు, దోమలతో విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలియజేశారు. మా బిడ్డలకు నరకం చూపించడం న్యాయమా అని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారని తెలియజేశారు. ఒక పక్క మూడు రాజధానులు కడతామంటూ పలుకుతున్నారని, మాకు మూడు మీటర్ల దుప్పటి ఇవ్వలేకున్నారని విమర్శించారు. 2018 లో ఉన్న మెమో రేటు 2022లో డబల్ రేట్ అయిందని చెప్పారు. గతంలో గ్యాస్ సిలిండర్ 450 రూపాయలు ఉంటే ఇప్పుడు 1100 రూపాయల వరకు ఉందని చెప్పారు. కందిపప్పు 40 రూపాయలు ఉంటే ఇప్పుడు 120 రూపాయల వరకు ధర పలుకుతుందని తెలియజేశారు. పామాయిల్ గతంలో 60 రూపాయలు ఉంటే ఇప్పుడు 150 రూపాయలు వరకు ధరలు ఉన్నాయని చెప్పారు. ఈ విధమైన 2018 ధరలకు ఎలా భోజనం పెట్టగలరు అని చెప్పారు. ఇంత దుర్భర దారిద్య పరిస్థితిలు ఎప్పుడైనా దాపురించాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి మేము ఎలా కనపడుతున్నామన్నారు. ప్రభుత్వాలు ఇలా మోసం చేయడం తగునా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి వెంకటరత్నం, చింతల కృష్ణ, సిహెచ్ మురళి, పెంచలయ్య, వెంకట రమణయ్య, కె.రమణయ్య దేవరకొండ, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన నలిశెట్టి శ్రీధర్

విశాలాంధ్ర-ఆత్మకూరు : జనసేన పార్టీ నాయకులు కొణిదల నాగబాబు శుక్రవారం హైదరాబాద్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇన్ చార్జి నలిశెట్టి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ సమస్యలు నడికుడి శ్రీకాళహస్తి రైల్వే పనులలో రాష్ట్ర ప్రభుత్వం తన వంతు నిధులు కేటాయించని కారణంగా జరుగుతున్న జాప్యం, ఆత్మకూరు మెట్ట ప్రాంత రైతుల వరప్రదాయని ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, నియోజకవర్గ రైతాంగం ప్రధాన సమస్య అయిన, చుక్కల భూముల సమస్యను సుమోటోగా పరిష్కరించడం, సోమశిల జలాశయం ముందు భాగంలో దెబ్బతిన్న ప్రాంతానికి మరమ్మతులు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మరియు అధ్వానంగా ఉన్న నియోజకవర్గ అంతర్గత రోడ్ల పరిస్థితి తదితర విషయాలను ఆయనకు వివరించారు. ఆయన వెంట నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ ఇన్ చార్జి అలహరి సుధాకర్, సూళ్ళూరుపేట నియోజకవర్గ న్ చార్జి ఉయ్యాల ప్రవీణ్‌లు ఉన్నారు.

నాడు నేడు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: నాడు నేడు పథకంలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులను సత్వరమే అనుకున్న సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ సిమెంట్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. నాడు నేడు పనులకు ఇండెంట్ మేరకు నిర్దేశిత సమయంలోగా సిమెంట్ సరఫరా చేయవలసిందిగా కోరారు. నాడు నేడు పనులకు సంబంధించిన బిల్లులు ఎటువంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు సిమెంట్ అందించలేని కంపేనీల ఇండెంట్‌ను రద్దు చేసి, త్వరితగతిన అందించగలిగిన ఇతర కంపేనీల వారికి ఇండెంట్ లను అందచేయవలసిందిగా కలెక్టర్ అధికారులకు సూచించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతో కీలక సమయమని, ఎట్టి పరిస్థితుల్లోను అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో సర్వ శిక్ష ఎ పి ఓ ఉషారాణి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ రంగ వర ప్రసాద్, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ సిమెంట్ కంపేనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-బిట్రగుంట: స్థానిక ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ మరియు రొట్రాక్ట్ విద్యార్థుల సహాయంతో కావలి ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరంను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి మరియు డైరెక్టర్ డాక్టర్ కె. రాజారెడ్డి తెలియజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు 40 మంది రక్తం దానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు తమ కళాశాలలో 44 క్యాంపులు నిర్వహించి మొత్తం 2215 యూనిట్ల రక్తమును దానం చేసినట్లు తెలిపారు. ఇంకా మాట్లాడుతూ మా ఇంజనీరింగ్ విద్యార్థులు ఎప్పుడు కూడా సోషల్ యాక్టివిటీస్ నందు చురుకుగా ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు బ్లడ్ ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్స్ పంపిణీ చేసినట్లు కూడా తెలిపారు. ఈ శిబిరం నందు ఆర్ ఎస్ ఆర్ పరిపాలనాధికారి ఆర్ వి రమణారెడ్డి, కావలి ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ జి. విజయ వాణి గారు వారి సిబ్బంది ఐ. రాజశేఖర్ మరియు కళాశాల ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్‌కుమార్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పందులకు నిలయంగా ఆర్అండ్‌బి భవనం

విశాలాంధ్ర-దుత్తలూరు: మండల కేంద్రమైన దుత్తలూరులో రోడ్డు భవనాల శాఖ అతిథి గృహం శిథిల స్థితికి చేరుకుంది ఆర్ అండ్ బి కేంద్రాన్ని అధికారులు పర్యవేక్షణ లేక పోవడం వలన ఇక్కడ పందుల సంతాన కేంద్రంగా ఉన్నది శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రేట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఉదయగిరి నియోజకవర్గం అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు చుండి హరి గోపాల్ రెడ్డి రోడ్డు భవనాల శాఖ అతిథి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భవనాల శాఖ అతిథిగృహం ముందు బాబులు అడ్డగా పందుల సంతాన కేంద్రంగా ఉన్నదన్నారు. ఒకపక్క అడుగు దూరంలో పంచాయతీ కార్యాలయం ఉన్న పంచాయతీ అధికారులు పట్టి పట్టినట్లుగా చూస్తున్నారు. మరోపక్క జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలు దుర్గంధాన్ని భరించలేక పిల్లలు అనారోగ్య పాలవుతున్నారు మరో అడుగు దూరంలో నేషనల్ హైవే 565 ఉన్నది కానీ అధికారులు పర్యవేక్షణ లేక పోవడం వలన కోట్లాది రూపాయల స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని పందుల సంతాన కేంద్రంగా మార్చివేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలన్నారు.

మంత్రితో గూడూరు ఆర్డీవో భేటీ

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు: గూడూరు ఆర్డీవోగా నూతనంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్ నెల్లూరు నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు మంత్రికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా మంత్రి కాకాని మాట్లాడితే విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులందరికి అందించాలని సూచించారు.

చిపినాపి హై స్కూల్ నందు భూమిపూజ

విశాలాంధ్ర-కలువాయి: నాడు - నేడు (సెకండ్ ఫేస్) ద్వారా కలువాయి మండలం లోని చిపినాపి హై స్కూల్ కు కోటి పది లక్షల రూపాయల వ్యయం అభివృద్ధికిపనులుకు శుక్రవారం జెడ్పీటీసీ సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఎం పి టి సి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కృష్ణయ్య చేతుల మీదుగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఏఎస్ఎన్ కుమార్, స్కూల్ కమిటీ చైర్మెన్ సంకల రమేష్,ఉపాధ్యాయులు వి.కృష్ణారెడ్డి ,శ్రీనివాసులు,పర్లకొండ సర్పంచ్ కేశవులు,కేశమనేని పల్లి సర్పంచ్ కృష్ణ,వైఎస్సార్సీపీ నాయకులు ఏలూరు వెంకటేశ్వర్లు,రతయ్య, నాయుడు, గోపిదేశి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈవో

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని వెంకట్రావు పల్లి ప్రభుత్వ అప్పర్ ప్రైమర్ పాఠశాలను స్థానిక ఎంఈఓ షేక్ మస్తాన్‌వలి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థిని విద్యార్థులలోని పఠనా సామర్థ్యం నైపుణ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విధానాన్ని పరిశీలించారు. ఎంఈఓ స్వయంగా విద్యార్థులకు గణితం బోధించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందవరంలో వీధి దీపాలకు మరమ్మతులు

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో ఈ మధ్య కురిసిన వర్షాల కారణం గా వీధి దీపాలు మరమ్మత్తు కు గురవ్వగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు గాలిబోయిన రామ్మోహన్ యాదవ్ సమస్యను గుర్తించి మరమ్మత్తు పనులను శుక్రవారం చేపట్టారు.గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కార ధ్యేయంగా పనిచేస్తున్నట్టు రామ్మోహన్ వెల్లడించారు.

సచివాలయంలో వైద్య సేవలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: కార్పొరేటర్‌గా విజయం సాధించి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి డివిజన్ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. డివిజన్లోని ఏసీ నగర్ లో 6 వ రోజు పర్యటించారు. ఈ సందర్భంగా కర్తం మాట్లాడుతూ డివిజన్ లో సచివాలయంలోని హెల్త్ సిబ్బంది చేత ప్రతిరోజు ఓపి సేవలు అందుబాటులో ఉంటాయని, బీపీ షుగర్ వంటి వాటికి ఉచితంగా టెస్టు నిర్వహించేలా చర్యలు చేపట్టామని వీటి కోసం అవసరమైన పరికరాలను సొంత నిధులతో సమకూర్చామన్నారు. డివిజన్ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేస్తే అనిల్ కుమార్ దృష్టికి తీసుకొని పోయి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామపాన్నారు.

అయ్యప్ప స్వామిదేవాలయంలో నిత్య అన్నదానం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరులోని శ్రీ మహ విష్ణువు శ్రీ అయ్య ప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానాలు, అక్టోబర్ 26 వ తేది నుండి డిసెంబర్ 5 వరకు మాలధరించి దీక్ష భూనిన స్వాములకు జరు గుతున్న నిత్య అన్నదాన కార్య క్రమము 31వరోజు శుక్రవారం రాపూరు స్థానికులు పంతగాని హరి జ్ఞాపకార్థం, భార్య వరలక్ష్మీ కుమారులు పెంచలయ్య, పెంచలసాయి మరియు చక్రవర్తి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.శుక్రవారం రాత్రి స్వాములకు బిక్ష పానుగంటి నాగరాజు-సుజాత కుటుంబ స భ్యులు నిర్వహించారు.ఆలయ ప్రదాన అర్చకులు హర్షవర్ధన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.శబరిమలైకి పోవు స్వాములకు అలయప్రాంగణంలో గణపతి హెూమముతో ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

హైస్కూల్‌లో ధ్యాన సాధనకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ధ్యాన సాధన శిక్షణా తరగతులు ప్రతి శుక్ర, శనివారాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 3 .15నుండి 4 .45వరకు మాస్టర్ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో ఈ ధ్యాన సాధన తరగతులు నిర్వహించారు.ఈ ధ్యాన సాధనతో శోధనతో విద్యార్థులకు ఏకాగ్రత ప్రశాంతంగా వస్తుందని సుబ్రమణ్యం పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొని ఏకాగ్రతను సంపాదించుకోవచ్చు అన్నారు. నెల్లూరుకు చెందిన రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి హెచ్‌ఎం దేవిడ్, షావలి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ సూచనలు

విశాలాంధ్ర-మర్రిపాడు: పల్లవోలు గ్రామ పంచాయతీ లోని తిక్కవరం గ్రామంలో మిరప మరియు మినుము, పత్తి పంటలను జిల్లా వనరుల కేంద్రము నుంచి వచ్చిన ఏడిఏ లక్ష్మి మాధవి ట్రైకోడెర్మా విరిడి (జీవ శిలీంద్ర నాశిని) ,మెటారైజియం అనిసోప్లియా((కీటకనాశన శిలీంద్రము) వాటి ఉపయోగాలు గురించి తెలియచేశారు. మిరప పంటలో నల్ల తామర పురుగులు (బ్లాక్ త్రిప్స్),మినుములు లో మారుకా మచ్చల పురుగు లను, ప్రత్తి పంటలో పచ్చ దోమలు వుండటం గుర్తించడం జరిగింది. వాటి నివారణ సూచనలు రైతులకు తెలియచేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ రామమోహన్ ,గ్రామ వ్యవసాయ సలహాదారుడు పి సురేష్ బాబు గ్రామ రైతులు హాజరు అయ్యారు.